# పి. కుసుమకుమారి 'విలువలు'

పరిమళాలను వెదజల్లే చల్లగాలిని ఈ అడవి అనే పాత్రలో నా కోసం ప్రకృతిమాత పదిలపరచి పిలుస్తున్నట్లున్నది. కొంతదూరం నడిచి, కాన్వాస్‌ను, రంగులనూ, బ్రష్షులనూ రెడీ చేసుకున్నాను. సన్నని మామిడిచెట్టు వెనుకగా సూర్యబింబం, ఒక స్త్రీ కొప్పులో పువ్వులా భాసిస్తున్నది. ఆ దృశ్యాన్ని కాన్వాసుపైకి మలిచాను. నా బొమ్మను సంతృప్తిగా చూసుకున్నాను. తిరిగి సరంజామాతో ఇంటిదారి పట్టాను.

ఇంకా పొద్దు వాలడానికి చాలా టైమ్ ఉన్నది. గూడేనికి చేరుతూన్నది ఆవుల మంద. అమాయకపు పల్లెటూరి పెళ్ళికూతురు ఫోటోకి ఫోజునిస్తూ, పూలజడను బారుగా చాచి పట్టుకున్నట్లుగా ఉన్నది. ఆవుల కాపరి ఈల పాటను వింటూ గూడెంలోకి నాకు తెలీకుండానే వెళ్ళాను.



అక్కడ ఒక గుడిసె గుమ్మానికి చుట్టూ అద్భుతరీతిలో బొమ్మలు వేసి వున్నాయి. ఆ పనిని పూర్తిచేసి, ఒక నేత గుడ్డమీద ఎర్రరంగు బ్యాక్‌గ్రౌండ్ మీద బొమ్మలు వేస్తున్నది మల్లిక.

మల్లిక అందమైన అడవి మల్లెపూవు! ఆమె వేళ్ళలో సున్నితమైన చిత్రకళ చకచకా పునర్జన్మను పొందుతున్నది.

"నువ్వు వేస్తున్నది నకాషీ చిత్రకళ కదూ!"

అర్థం కాని చూపులతో నా వైపు చూసింది మల్లి.

"ఏమో, అలాటి పేర్లు గూడా మాకు తెలీవు గానీ, బాబూ! ఇలా మాకు తోచినదేదో వేసేస్తాము అంతే!" ఒకింత సిగ్గుపడ్డాను.

ఏ ప్రతిఫలాన్నీ ఆపేక్షించకుండా అడవిలోని పూలో, ఆకులో సువాసనలను వెదజల్లుతున్నాయి. అలాగే ఈ పల్లీయుల నిర్మలమైన చేతుల్లో కళలు మనగలుగుతున్నాయి.

నాబోటివాడు ఆలోచించే తీరే వారికి భిన్నమైనది. ఒక బొమ్మను వేస్తే రాబడి ఎంత ఉంటుందో అనే ఆలోచిస్తాము. ఒక రూపాయి పెట్టి, మట్కాలో వందలు సంపాదించాలనే కోరిక, రెండు రూపాయలతో లాటరీలో లక్షలు కొట్టేయ్యాలని వాంఛ. వెయ్యి రూకలతో వ్యాపారం పెట్టి, ఏడంతస్థుల మేడను కట్టేయ్యాలని ఉవ్విళ్ళూరుతాము. కాని ఈ పల్లెవాసులు ఇంత నిష్కల్మషంగా వేస్తూన్న బొమ్మలతో మా కళాఖండాలు సరితూగుతాయా?



ఎన్నెన్నో భావాలు గుడుగుడుగుంచం ఆడాయి నా మదిలో ఆ ఒక్క క్షణంలో! నాలిక ఊరుకోలేదు.

"నేతగుడ్డను మీరు కూడా బజార్లో కొన్నారు కదా మల్లీ! కనీసం ఆ ధరకు కూడా గిట్టుబాటు అయ్యేటట్లు సిటీమార్కెట్లులో అమ్మవచ్చు కదా!" అన్నాను.

"ఇదిగో కదా కదాల కథల బాబుగారూ! నేను మీ బోటి దొరలకు పాలుపోసి, నాలుగు రాళ్ళు సంపాయిస్తూనే ఉన్నాను గందా! మాకు నాలుగువేళ్ళూ నోట్లోకి పోవడానికి ఆ డబ్బులు బాగా సరిపోతాయి."

"బొమ్మలు అమ్మితే బోలెడు డబ్బు వస్తుంది."

"సరే బాబూ! ఆ బోలెడు డబ్బును నేనేం చేసుకోవాలి అంట! బొమ్మలు అమ్మేటంత పనికిమాలిన పనికి ఈ గూడెంలో ఎవ్వరికీ పురిగొల్పమాకు బాబూ! నేను గాబట్టి సరిపోయింది. ఇంకోళ్ళయితే చప్పగా తన్ని వదుల్తారు మిమ్మల్ని."

మల్లి మాటలు నా మనసు మీద ఈ కల్పిత వ్యవస్థ మీద, ఈ యాంత్రిక సంస్కృతి మీద కొరడా దెబ్బల్లా ఛెళ్ళుమన్నాయి.

"నిజమే! పైసలను కూడబెట్టే అవసరం వారికి ఏమున్నది? రూపాయిని త్రివిక్రమావతారంగా మలచి, మార్చి నిలిపి ఆరాధిస్తున్న యాంత్రికయుగ ప్రతిబింబాన్ని నేను. నా పిల్లల గొప్పగొప్ప చదువుల కోసం, నా కూతుళ్ళను ఆఫీసర్ సంబంధాలను చేయడం కోసం నేను ధనాన్ని కూడబెట్టడంలో వెంపర్లాడక తప్పడం లేదు. వీరిముందు నేను గొప్ప విజ్ఞానిని అనుకుంటూ, దర్పం ప్రకటిస్తూ నిలబడిన అల్పజీవిని. నా మనసులో

క్రమ్ముకొస్తున్న ఆలోచనలను పక్కకునెడ్తూ "వెళ్తొస్తాను మల్లీ! రేపు ఇంకో శేరు పాలు ఎక్కువ తీసుకురా! నా స్నేహితులు వస్తున్నారు" అన్నాను.

★ ★ ★

మర్నాడు గిన్నెలో ఎక్కువ పాలు పోసింది. సిటీ నుండి అప్పుడప్పుడూ ఆఫీసుకు లీవ్ పెట్టి, ఇలా గూడేనికి వస్తుంటాను. ఈ కాటేజీలో మకాంవేసి, నేను వేసే బొమ్మల కోసం, నేను తీసే ఫోటోల కోసం మనోజ్ఞ దృశ్యాలను వెదుకుతూ, ఆ అడవిలో తచ్చాడుతూంటాను.

"బాబూ! రేపు మా మావతో మనువౌతది నాకు. మా తమ్ముడితో పెందుర్త పంపిస్తాను. బయట కనిపెట్టి ఉండి తీసుకోండి. వాడికి మీరు తెలువదుకదా!" మల్లిక కొసరు సిగ్గుతో సిరు నవ్వుతో చెప్పింది.

ఇంతలో నా ఫ్రెండ్ రజనీష్ కళ్ళు నలుసు కుంటూ బయటికి వచ్చాడు. మామూలుగా అయితే, తొమ్మిది అయితేగాని నిద్రలేవడు. మగువ పలుకు మహిమ సోకితే వాడు, అర్ధరాత్రి బ్రాహ్మీ ముహూర్తంలో కూడా చటుక్కున లేస్తాడు. నేను లోపలికి వచ్చి నా సూట్‌కేసు తెరిచాను. బయటి నుండి వారి సంభాషణ చెవుల్లో పడుతూనే ఉన్నది.

"నీ మావ అంటే... ఎవరూ?" ఆ పిత్తకాలివాడేనా? అందాల ముద్దబంతి పూవువు, నీకు వాడితోనా పెళ్ళి.

"వాడు" అని అంటూ రజనీష్ హీనంగా పిలిచినా, మల్లికి అట్టే బోధపడలేదు. ఆ పల్లె ఉనికిలో "మీరు" "తమరు" అనే పదాలకు ప్రత్యేక గౌరవార్థక సంబోధనలుగా రూపొందలేదు. అందుకే మల్లికి తన భర్తను పట్నంబాబు అవమానిస్తున్నాడనే ప్రత్యేక అంశం గోచరించలేదు.

"నువ్వు నాతోరా! మా బిల్డింగులో మంచి పని ఇప్పిస్తాను. రాణీలా ఉండొచ్చు. నువ్వు 'ఊ' అంటే నా దగ్గరే మహారాణిలా దర్జాగా ఉందువుగాని. కార్లలో విన్ను తిప్పుతాను. కావలసినవన్ని భోగాలు అనుభవిద్దువుగాని.

ఈ సారి ఒక ఫ్రీగా మల్లికి రజనీష్ మాటల్లోని కుత్సితం వెంటనే అర్థమైపోయింది.

"అయితే బాబూ! మీ కంటే గొప్పవాడు ఆ బస్తీలో నాకు అగుపడ్డాడనుకోండి. నేను ఆడికాడికి వెళ్ళిపోయానుకోండి. అది కూడా మీ నీతికి మీ ఆచారాలకీ సరిపోతుందా బాబూ!"

సూట్‌కేసులో డబ్బులు పట్టుకుని బయటికి వస్తూ నా దోస్తువేపు చూశాను. వాడిమొహం కోపంతో కందగడ్డలా ఉన్నది. "సరే, నా ఊసు ఒగ్గేసెయ్యండి. నాను మనువాడబోతున్న మావను ఒగ్గేయమని సలహా పారేసినారు గందా! మరి మీ ఆలి (భార్య) కూడా వేరే ఎవర్నన్నా చూసుకుంటే ఎలాగ ఉంటుంది. మీరు చెప్పిన ఆచారమే గదా ఇది! ఎవరి దాకనో ఎందుకు? ఇదిగో ఈ దొరబాబు మీకన్నా చాలా చక్కగా ఉన్నాడు. ఈయన్ని మీ ఆలి ఉంచుకోదా ఏమిటి?"

మల్లి నోటివెంట దుబ్బులేని పిడుగుల్లా కురిశాయి పదాలు. నా గుండె గుభిల్లుమంది. రజనీష్ "ఏమన్నావే? ఆం......" కోపంతో చెయ్యి ఎత్తి, కొట్టబోయాడు.

కాని మల్లి గట్టిగా పట్టుకుని, అలాగే ఆపింది. పల్లెటూరి ప్రౌఢ సౌష్ఠవ శిల్పానికి ప్రతికృతి ఆమె. ఆమె బలమైన చేతిపట్టులో రజనీష్ చెయ్యి వెనక్కి నరాలు పట్టుకున్నాయి.

"నీ పెళ్ళికి చీర కొనుక్కో మల్లీ! నీకు అన్నయ్యగా పసుపుకుంకుమ కోసం ఇస్తున్నాను" అని నూటనరహారు రూపాయలు ఇచ్చాను. ముందువద్దని "నా మంచితనం మీద నమ్మకం" కలిగి తీసుకున్నది.

★ ★ ★

ఆ కోనలోకి ఇప్పుడు కూడా వెళ్ళుతూనే ఉన్నాను. అక్కడ గట్లు చెట్లమీద, తామరల చెరువుల్లోన పిత్తకాలి మావతో మల్లిక నవ్వుతూ కేరింతలు కొడ్తూ ఉండడం నాకు అడపాదడపా ఎదురయ్యే కమనీయ దృశ్యమే!

ఎటొచ్చీ నా జీవనయానపు మెలికలలో ఒక ఫ్రెండ్‌షిప్‌లో మాత్రం మార్పు వచ్చింది.

అది రజనీష్ నాతో మాట్లాడడం, ఉత్తరాలు రాయడం అన్నీ మానేశాడు. ఆ తర్వాత నన్నేగాదు, ఏ పురుష స్నేహితుడినీ తన గుమ్మం తొక్కనివ్వలేదు.


## తెల్లమచ్చలకు చికిత్స

తెల్లమచ్చలకు నివారణ లేదనుకోకండి. సకాలంలో చికిత్సచేస్తే అన్ని వ్యాధులవలె నయమౌతుంది. దీర్ఘకాలిక పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చలను మాపుమాపే విధానాన్ని కనుగొన్నాం. ఈ మందు ప్రభావంవల్ల వాడిన వెంటనే చర్మంలో మార్పు ప్రారంభమై సహజ వర్ణానికి వస్తుంది. ఇతర మందులు వాడి నిరాశ చెందిన వారు మా మందువాడి సంతృప్తి పొందండి. మీ వ్యాధి పూర్తి వివరాలు రాసి ఉచితంగా ఒక మందు పాకెట్ పొందండి.

SHRI AURVEDIC PHARMACY (M/51)

P.O. KATRISARIA (GAYA)

## గ్రే హెయిర్ నల్లగా మారుతుంది

హెయిర్ డై అవసరం లేకుండా వెంట్రుకలు ఎర్రబడకుండా, ఊడిపోకుండా ఆయుర్వేద చికిత్సా విధానం పనిచేస్తుంది. ఎర్రజుత్తు సహజమైన నలుపు రంగులోకి మారుతుంది. జుత్తు మెరుపుతోపాటు, పొడవుగా పెరుగుతుంది. తలకు చల్లదనాన్ని ఇస్తుంది. కళ్ల బలహీనతను నివారిస్తుంది. ఒక కోర్సు మందు (లోనకి, బయటికి వాడేది) 45 రూ. పోస్టేజి అదనం.

SHRI AYURVEDIC PHARMACY (M/85)

P.O. KATRISARIA (GAYA)


## జూహీ పోటీ



ఇటీవల జరిగిన ఒక పాపులారిటీ సర్వేలో జూహీచావ్లాకు మాధురీదీక్షిత్‌తో సమానంగా రేటింగ్ వచ్చిందట. ఇప్పటికే శ్రీదేవి, మాధురీదీక్షిత్‌లను తమ గ్రూపులోకి తీసుకున్న కపూర్ బ్రదర్స్ (బోనీ, అనిల్) ఇప్పుడు జూహీ పాపులారిటీని చూసి ఆమెకు కూడా వలవేస్తున్నారు.